# పరిరక్షణ ఫలితాలు - 37

రచన - పరిశోధన : అనురాగ్ శర్మ
అనువాదం : షేక్ గౌస్ బాషా, నెల్లూరు
అధ్యాపకులు.

## పాత్రలు

డా॥ అభిలాష్ (47), పల్మనాలజిస్ట్, పరిమళ భర్త (అ)

డా॥ పరిమళ (46), గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్, అభిలాష్ భార్య (ప)

గీతం (20), కళాశాల విద్యార్థి, అభిలాష్ కుమారుడు (గీ)

లయ (15), 9వ తరగతి విద్యార్థిని, అభిలాష్ కుమార్తె (ల)

డా॥ శ్రీకర్ (47), పర్యావరణవేత్త, ఆచార్యులు (శ్రీ)

డా॥ ఆశిఫా (47), ఆయుర్వేద వైద్య ఆచార్యులు (ఆ)

# పరిచయం

ప్రకృతిలోని సహజసిద్ధ వనరులైన నీరు, నేల, గాలి వంటి వాటి యొక్క ప్రాముఖ్యతను, పరిరక్షణను గుఏరించి తెలియజేసే ఎపిసోడ్ ఇది. పరిరక్షణ కొరకు వ్యక్తులు, సమాజం, రాజ్యం ఏంచేశాయి అనేదానిపై కూడా దృష్టి పెడుతుంది. పర్యావరణ పరిరక్షణ ఉద్యమకాలంలో జరిగిన కొన్ని ఆసక్తికర అంశాలతో బాటు మన స్థాయిలో మనం పరిరక్షణ కొరకు పాటించాల్సిన జాగ్రత్తలు మొదలైనవి కూడా ఇందులో చర్చించడం జరిగింది.

(వంట పాత్రలను శుభ్రం చేస్తున్న శబ్దాల నేపథ్యం)

అభిలాష్ : హలో మేడంగారూ! నాకేమైనా అల్పాహారం పెట్టేది వుందా, లేదా? దినమంతా పాత్రలు తోమిస్తూనే ఉంటావా?

పరిమళ : ఆదివారమండీ ఈ రోజు. అయినా పాత్రలు శుభ్రం చేయకుంటే దేంట్లో తింటారు? శాంతీ... త్వరగా అంట్లు తోమిరా! ఈలోపు నేను స్నానం చేసి వస్తా!

అ : నేనైతే ఎప్పుడో స్నానం చేశా, ఆకలౌతోంది.

ప : ఉండండి. కొంచెం ఓపిక పట్టండి. మీకు తెలుసుకదా! నా స్నేహితురాలు డా॥ ఆశిఫా, ఆమె భర్త శ్రీకర్ అతిథులుగా ఈ రోజు మనింటికి వస్తున్నారు.

అ : ఓ... అదా కంగారు? రేయ్ గీతం.. ఎక్కడికి ఉదయాన్నే బయలుదేరావ్? నీ సంగీత సాధన కొనసాగుతోందా, లేదా?

గీ : లేదు నాన్నా! నా స్నేహితుడు రవి ఇంటికి వెళ్తున్నా జీవులు – సంరక్షణకు సంబంధించిన పుస్తకాలు తెచ్చుకుందామని.

అ : అంటే రవి నీకంటే నోట్స్ బాగా రాస్తాడా? సరే... ఆశిఫా ఆంటీ దంపతులు ఏ క్షణంలోనైనా మనింటికి రావచ్చు. వాళ్ళొచ్చి వెళ్ళింతర్వాత వెళ్ళొచ్చు కదా! అమ్మ నాకు అల్పాహారం చేసిందో లేదో చూడు వెళ్ళి.

గీ : సరే నాన్నా! చాలాసేపటి నుంచి అల్పాహారం అడుగుతూనే వున్నారుగా!

అ : వింటున్నావా?

గీ : ఏంటి నాన్నా మీరు... పల్మనాలజిస్ట్ బ్రేక్‌ఫాస్ట్ కోసం గోల పెడుతున్నారు. ఉదయాన్నే టీ తాగారు కదా? కొంచెం ఓపిక పట్టండి.

అ : నేను డాక్టర్నయితే బ్రేక్‌ఫాస్ట్ త్యాగం చేయాలా?

... 2.

గీ : వద్దు లెండి... నేను వెళ్ళి అమ్మని అడిగి వస్తా. అయినా ఆకలేసినప్పుడు తినాలి గానీ టైం అయింది కాబట్టి తినాలి అనుకోవడం కరెక్ట్ కాదు కదా!

అ : నేను ఒప్పుకుంటున్నా.... కానీ... మీ అమ్మ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ కదా.. అందుకని ఆమె మాటల్ని తప్పకుండా గౌరవిస్తా. కాకపోతే నాకు ప్రస్తుతం బాగా ఆకలేస్తోంది. పేగులు అరుస్తున్నాయ్... అయినా మీ అమ్మ నా నోటికి చిక్కం వేసింది. అర్థాకలితో అలమటిస్తున్నా! (అంటూ నవ్వుతాడు).

(లయ ప్రవేశం)

లయ : నాన్నా! పొట్ట, దాని కష్టాల గురించి అమ్మకు క్షుణ్ణంగా తెలుసు కదా!

అ : ఆ! లయా! లేటుగా నిద్ర లేచినట్లున్నావ్! సర్లే.... నువ్వన్నది కరెక్టే... అయితే ఏ మనిషినీ ఆకలితో మాడ్చకూడదు. పప్పుధాన్యాలు, కూరగాయలు తినడంలేదని బాధపడవా?

గీ : లేదు నాన్నా... ఇంకా సంతోషిస్తాయి... పరిరక్షిస్తాయి. నా ప్రాజెక్ట్‌ని మీతోనే మొదలెట్టాలి. (గీతం, లయ ఇద్దరూ కలిసి నవ్వుతారు).

ల : గీతమన్నా... బాగా చెప్పావ్.

అ : ప్రయోగాలన్నీ నాతోనేనా (బిగ్గరగా) పరిమళా! ఆకలి.

(దృశ్యం మార్పు – సంగీతంలో మార్పు – కాలింగ్‌బెల్ శబ్దం)

ప : ఆశిఫా వాళ్ళు వచ్చినట్లున్నారు.

అ : ఇంత తొందరగానా... నేనింకా బ్రేక్‌ఫాస్ట్ చేయలేదు...

ప : శాంతీ... అందరికీ బ్రేక్‌ఫాస్ట్ సిద్ధం చెయ్... అందరం తింటూ మాట్లాడుకుంటాం. (అలానే అమ్మా అని వెనుక నుంచి సమాధానం)

అ : సరే... మంచి ఆలోచన పరిమళా... త్వరగా ఏర్పాటు చెయ్. (తలుపు తెరచిన శబ్దం. నడుస్తున్నట్లు చప్పుడు).

ప : రండి... రండి... స్వాగతం! నమస్తే శ్రీకర్‌గారూ! ఎలా ఉన్నారు?

ఆశిఫా : బాగున్నాం... ఘుమఘుమలు ఏంటో...?

అ : అవి ఘుమఘుమలే... ఇంకా మాకు వడ్డించలే... (అందరూ గొల్లున నవ్వుతారు).

శ్రీకర్ : (నవ్వుతూ) డా॥ అభిలాష్‌గారూ! బాగున్నారా? బాగా ఆకలిమీదున్నట్లున్నారు. ఇంకా బ్రేక్ ఫాస్ట్ తినలేదా? అయ్యో! (మరలా నవ్వుల పువ్వులు).

ఆ : లయా.. నువ్వు 9వ తరగతి కదా! గీతం నువ్వు డిగ్రీ మొదటి సంవత్సరం.. అవునా? నేను కరెక్టా... కాదా?

ల, గీ : (కలిసి) అవునాంటీ....!

శ్రీ : గీతం, డిగ్రీలో ఏ గ్రూపు తీసుకున్నావు?

గీ : జువాలజీ.. జంతుశాస్త్రం అంకుల్.

అ : శాంతీ! ఇంకా ఏంటి ఆలస్యం? త్వరగా అందరికీ అల్పాహారం తీసుకురా! అడుక్కోవాల్సి వస్తోంది (వ్యంగ్యంగా) పైగా ఆహార పొదుపు (అందరూ నవ్వుతారు).

శ్రీ : నేనొచ్చినప్పటి నుంచి ఆ మాట విన్లేదే... మరెందుకొచ్చింది... ఆహారం పరిరక్షణ?

ల : లేదంకుల్... గీతమన్న ప్రాజెక్టది.

ఆ : గ్రేట్ గీతం... శ్రీకర్‌గారు... విశ్వవిద్యాలయంలో పర్యావరణ శాస్త్రమే బోధిస్తుంటారు.

గీ : నాకు తెలుసాంటీ... మీరు కూడా ఆయుర్వేద వైద్యులు కదా! మీనుంచి చాలా మొక్కల గురించి తెలుసుకోవచ్చు. అందుకే నా స్నేహితునింటికి వ్కకుండా మీకోసమే ఆగా.

శ్రీ : పరిరక్షణ.. పరిరక్షణ గురించే అనుకుంటున్నాం కదా! జీవుల మనుగడకు ముఖ్యమైన గాలి, నేల, నీరు సంరక్షణ గురించి మాట్లాడుకుందాం.

ఆ : మానవులే వీటన్నింటిని కాలుష్యానికి గురిచేశారు. (నిట్టూరుస్తూ) అయినా నేలల పరిరక్షణ తోటే మన చర్చ ప్రారంభిద్దాం.

అ : లేదు ఆశిఫా! ముందు మన బ్రేక్‌ఫాస్ట్‌తో మొదలెడదాం.

ప : అబ్బ! బ్రేక్‌పాస్టో అని గోలపెడుతున్నారు. తయారయింది. తెస్తున్నారు. వచ్చేంతవరకు కొంచెం ఓపికబట్టి డా॥ శ్రీకర్ మాటలు వినండి.

అ : సరే మేడం... ఇక అడగను (విసురుగా) (అందరూ నవ్వుతారు).

శ్రీ : పంచభూతాలలో ప్రధానమైనది నేల. దాంతో ప్రారంభిద్దాం. అనేక సహజ వనరులు దాని క్రిందకే వస్తాయి. నేలను పరిరక్షించాల్సిన మనం, దాన్ని ఉపేక్షిస్తున్నాం. ఆహార చక్రానికి నీరు, సూర్యరశ్మితో బాటు నేల కూడా అత్యంత ప్రాముఖ్యతను కలిగివుంది.

గీ : అవునంకుల్! నేల మొక్కలు, చెట్లు పెరగడానికి కావలసిన పోషకాలను విరివిగా అందిస్తున్నది.

ఆ : సారవంతమైన నేల లేకుండా ఏ మొక్కా జీవించలేదు. అందుకే మనం నేలను కాపాడుకోవాలి. కోతకు గురికాకుండా సంరక్షించుకోవాలి. అంతేకాదు. నేల సారాన్ని కోల్పోకుండా కాపాడుకోవాలి. ముఖ్యంగా రసాయన ఎరువుల నుంచి సంరక్షించాలి.

శ్రీ : గాలి లేదా నీటి వలన కోతకు గురైన నేలను యాంత్రిక విధానాలతో కాపాడుకో లేము. కేవలం బయోలాజికల్ పద్ధతిలోనే పునర్నిర్మాణం సాధ్యం.

అ : డా॥ శ్రీకర్! నువ్వన్నది నిజం. ఈ విషయం మన రైతు సోదరులకు బాగా తెలుసు. తరాలుగా ఇదే జరుగుతున్నది. అయినా నాలాగే నేల సారాన్ని కోల్పోతున్నది. (గొల్లున నవ్వు).

అ : డా॥ శ్రీకర్! నిజమే. నేల విషయం అలాగే ఉంది. నిజానికి నేలతల్లి బ్యాంకు ఖాతా లాంటిది. దానినుంచి ఎంత తీస్తామో, అంత వేస్తేనే ఆ ఖాతా తరిగిపోకుండా ఉ ంటుంది. లేనట్లయితే ఒకానొక రోజు ఖాతా ఖాళీ అవుతుంది.

ఆ : నేల నుంచి అనేక ఖనిజ లవణాలను తవ్వి తీసుకుంటున్నాం. కాని వాటిని తిరిగి భర్తీ చేయడం లేదు. అందువల్లే భూసారం క్రమేపీ క్షీణిస్తోంది.

ప : అలాంటి సందర్భాలలోనే పరిరక్షించాల్సిన ఆవశ్యకత ఉంటుంది.

శ్రీ : గమనించండి. ఈమధ్య రైతులు వరి కోతలైన తరువాత మొదళ్ళను కాల్చేస్తున్నారు. నిజానికి ఇది కాలుష్యానికి దారి తీస్తుంది. అంతేకాదు. ఆ మంటలు నేలలో ఉండే సూక్ష్మజీవులను నాశనం చేస్తున్నాయి. కొన్నిసార్లు నేల సారవంతం కావడానికి సహకరించే బాక్టీరియాను ధ్వంసం చేస్తున్నాయి. ఒకసారి ఇలాంటి నష్టం జరిగిన తరువాత మీరు ఎరువులు వేసినా ప్రయోజనం ఉండదు. తెలుసా?

ఆ : పాతరోజుల్లో ప్రజలు ఇలాంటి విషయాల పట్ల అంటే పొలం వదిలి వేసిన గడ్డి, మొదళ్ళు ఇలాంటివి నేలను కప్పి ఉంచటానికి ఉపయోగించి నేలను సంరక్షిస్తుందేవారు. నేలలోని తేమ శాతం తగ్గకుండా ఇవి కాపాడేవి. అంతేకాదు. సూక్ష్మజీవుల అభివృద్ధికి తోడ్పడి నేల సారవంతంగా మారేటట్లు ప్రయత్నించేవి.

.. 5.

శ్రీ : గీతం నీకు తెలుసా? చాలా పంటలు పొటాషియాంని మొదళ్ళలో దాచుకుంటాయి. దాన్నే తగలబెట్టేస్తున్నాం. దీనికి బదులు ఓ గుంట తీసి దాన్లో వేసి మగ్గిస్తే మంచి సేంద్రియ ఎరువు తయారౌతుంది. దాంట్లో పొటాషియం అధికంగా ఉంటుంది కాబట్టి మరలా ప్రత్యేకంగా పొటాషియం కొని పొలాలకు అందించాల్సిన అవసరం ఉండదు.

అ : అవును... నిజం శ్రీకర్! పట్టణాల్లో ఈ పోషకాల దుర్వినియోగం మరీ ఎక్కువగా ఉంటున్నది.

ల : ఎలా నాన్నా?

అ : లయా! నేను మాట్లాడుతున్నది మన వంటగదుల్లో జరిగే దుర్వినియోగం గురించి. పండ్లు, కూరగాయలు సహజసిద్ధంగానే నేలలో కలిసిపోతాయి. చెత్తాచెదారం నుంచి జీవసంబంధ చెత్తను వేరుచేసి కుప్పలు వేస్తే కొంతకాలానికి కొండలను మించి కుప్పలు ఏర్పడతాయి. ఎరువులు కొనాల్సిన అవసరం కూడా ఉండదు.

ల : ఓహ్! చెత్తను కూడా నీలం, ఆకుపచ్చ కుండీలలో సేకరించడం గురించా మీరు మాట్లాడుతున్నది? నీలం రంగు చెత్త కుండీలలో నేలలో కలిసిపోని చెత్త, ఉదాహరణకు ప్లాస్టిక్ సీసాలు, అల్యూమినియం ఆహార ప్యాకెట్లు మొదలైనవి, ఆకుపచ్చ రంగు చెత్త కుండీలోది అవసరమైతే కంపోస్టుగా మార్చుకోవచ్చు కదా నాన్నా!

అ : అవును లయా.. కరెక్టుగా చెప్పావు. భూమిలో కలిసిపోయే వాటితో కాంపోస్ట్ తయారుచేస్తే అందులో 15 నుండి 16 వరకు పోషక విలువలు ఉంటాయి. అదే రసాయన లేదా ఎన్.పి.కె. ఎరువులలో కేవలం 3 మాత్రమే.

గీ : వావ్ నాన్నా! మీకు కేవలం ఊపిరితిత్తుల గురించే తెలుసనుకున్నా... మట్టి గురించి కూడా మీకు చాలా తెలుసన్న మాట.

అ : రేయ్ గీతం... మీ అందరి ఆరోగ్యం జాగ్రత్తగా ఉండాలంటే నేను అన్ని విషయాలు తెలుసుకోవాలి కదా! పరిమళా .. శాంతిని నా గురించి మానవులందరి గురించి పట్టించుకోమను.. అదే....

ప : (నవ్వుతూ) నాకర్థమైంది లెండి... శాంతి ఏంచేయాలో.. మానవులందరి గురించి శాంతి ఏంచేస్తుంది?

అ : వృధా ఆహారాన్ని, కూరగాయలు, పండ్ల తొక్కల్ని అన్నింటిని ఆకుపచ్చ చెత్త కుండీలో వేస్తే చాలు ఆమె మానవాళికంతా సేవలు చేసినట్లే. (అందరూ ఓహ్ అని నవ్వుతారు).

గీ : అంకుల్... మనం సహజ వనరులను పరిక్షించుకోవాలంటే వాటి వాడకం తగ్గించుకోవడమే కాకుండా పునర్వినియోగం మరియు రీసైకిల్ చేయాలి... అంతేకదా?

శ్రీ : అవును ఖచ్చితంగా! చూడు గీతం! మనం పాస్ఫరస్ అంటే భాస్వరం ఎరువు ఉపయోగించినపుడు 80 నుండి 82 శాతం నేలలో కలవటం లేదు. తిరిగి లభించడం లేదు. ప్రతి సంవత్సరం ఇదే తీరు కొనసాగుతూ ఉంది.

ఆ : దీనివల్ల రైతులకు ఎరువుల పెట్టుబడి ప్రతి సంవత్సరం పెరుగుతూనే ఉంది. మట్టిని సుసంపన్నం చేయడానికి సులభమైన ద్రవసూక్ష్మజీవ బయో ఎరువులు ఉన్నా రసాయన ఎరువులవైపే మొగ్గుచూపుతున్నారు.

ల : ఏంటీ ద్రవసూక్ష్మజీవ బయో ఎరువులా? ఇదేంటి?

శ్రీ : (నవ్వుతూ) ద్రవసూక్ష్మజీవ బయో ఎరువులు అంటే ఏంటో కాదు లిక్విడ్ మైక్రోబయో ఫర్టిలైజర్. మొక్కలకు అధిక మొత్తంలో పోషకాలు అందేవిధంగా సహకరించే సూక్ష్మజీవులు కలిగియున్న ఎరువులు అని. నిజానికి ఆ సూక్ష్మజీవులు చేస్తున్న పనికి కృతజ్ఞతలు చెప్పాలి. ఇలాంటివి పొడి లేదా ద్రవ రూపంలో లభిస్తాయి.

ఆ : అంటే! కొన్ని సూక్ష్మజీవులు భాస్వరం మట్టిలో కలిసేటట్లు సహకరిస్తాయి. అంటే మొక్కలు స్వీకరించటానికి అనుగుణంగా వుండేట్లు చేస్తాయి. ఇలాంటి సూక్ష్మజీవులు మట్టిలో సమృద్ధిగా ఎదగాలంటే పేడ లేదా కాంపోస్ట్ లాంటి ఎరువును వినియోగించాలి. ఇలా చేస్తే పంటలు బాగా పండుతాయి. సమృద్ధ పోషక విలువలు కలిగి ఉంటాయి.

ల : అలాగా! ఎవరైతే పంట పొలాల్లో కోతలైన తరువాత వదిలేసిన మొదళ్ళను, చెత్తను తగలబెడుతున్నారో వారు నేలను నాశనం చేయడమే కాకుండా మొత్తం మానవాళికే హాని చేస్తున్నారనేగా!

అ : అవును తల్లీ! అందుకే ఓ సందేశాన్ని విస్తృతంగా సమాజంలోకి తీసుకెళ్ళాలి. రాబోయే తరాల మనుగడ యంత్రాలమీదో, సాధనాల మీదో ఆధారపడి లేదు, కేవలం ప్రకృతి తల్లి కారణంగానే సంతోషంగా ఉండగలరు. అన్ని స్థాయిల్లో సహజ వనరుల సంరక్షణ చేయడమే మానవుల కర్తవ్యం.

.. 7.

ప : చాలా బాగా చెప్పారండీ! మానవాళి మనుగడ యంత్రాలపై ఆధారపడి లేదు, కేవలం ప్రకృతి మాత చల్లని చూపే అని బాగా చెప్పారు.

అ : కాని పరిమళ నా మనుగడ మాత్రం ఉదయ అల్పాహారం మీదే ఆధారపడి ఉంది. అదే నాకింతవరకు లభించ లేదు.

(నవ్వుల పువ్వులు)

శ్రీ : ఏదైతే అఖిలాష్‌గారు 'ప్రకృతిపైన మానవాళి భవిష్యత్తు ఆధారపడి ఉంటుం'దని వక్కాణించారో అది నూటికి నూరుపాళ్ళు నిజం. దాని గురించి మనం దృష్టి పెట్టాలి. ఎందుకని భూమిపై నున్న సారవంతమైన నేలలు బీడు భూములగా, ఎడారులుగా మారుతున్నాయి? ఎలా కాలుష్యం జంతు, వృక్ష సంపదను ఛిన్నాభిన్నం చేస్తున్నది? జీవ వైవిధ్య నష్టం జరగకుండా అభివృద్ధి కోసం ప్రకృతి నియమాలేంటి అన్న దానిపై మనమందరం దృష్టి సారించాలి.

ఆ : మరొక ముఖ్యమైన దృష్టి పెట్టాల్సిన అంశం నీటి కాలుష్యం, నీటి కొరత, మంచి నీటి సరఫరా కొరకు పెద్ద ఎత్తున ఆందోళనలను వస్తాయి. నీటి కొరత వ్యవసాయంతో ముడిపడి ఉంది. 90% నీటిని వ్యవసాయానికి 10% నీటిని గృహ అవసరాలకు వినియోగిస్తున్నాము.

శ్రీ : అవును, నీరు కూడా పెద్ద సమస్య కాబోతోంది. మెట్రో నగరాలలోని మానవుల సగటు నీటి వినియోగం తలకు 250 లీటర్లు కాని అదే ఐదు నక్షత్రాల హొటల్‌లో ఇది 500 లీటర్లు.

అ : ప్రజలు నీటి కొరత అని గగ్గోలు. అసలు ఒక మనిషికి 250 లేదా 500 లీటర్ల నీరు అవసరమా?

ఆ : అవును... ఇది బాధాకర అంశం. నీటిని నగరాలలో బాగా వృథా చేస్తున్నారు. బాత్‌రూం, టాయిలెట్స్‌లలో నీటి వృథా జరుగుతోంది. కార్ల శుభ్రత కొరకు ఎంత నీటిని వృథా చేస్తున్నారో... (నిట్టూర్పుగా).

ప : టాయిలెట్స్‌లో నీటి పొదుపు గురించి నేనె చెప్తా. నిజానికి చాలా నీటిని వృథా చేస్తున్నాము. చాలా తక్కువ నీరు చాలు శుభ్రం చేయడానికి. ఎంత నీరు అవసరమో అంతే వినియోగించి వాడుకుంటే నీటి వృథా తగ్గి నీటి కొరత తగ్గుతుంది. దాని కొరకు లీటరు బాటిల్‌ని టాయిలెట్‌లో వుంచుకోవాలి.

ల : ఓహ్ అందుకా... మనింట్లో టాయిలెట్‌లో లీటర్ బాటిల్ పెట్టింది. నువ్వు సామాన్యురాలివి కాదమ్మా! (నవ్వులు)

శ్రీ : నీటి సంరక్షణ విషయంలో మన దేశానికో గుర్తింపు ఉంది. 500 సం॥ల పూర్వమే సింధు నాగరికత కాలంలో భూగర్భ నీటిపారుదల వ్యవస్థ వినియోగించారు. నిజానికి భూగర్భ డ్రైనేజి వ్యవస్థకు ఆద్యులు మనవాళ్ళు.

అ : బాగా పరిశీలించారు శ్రీకర్‌గారూ! పూనాకు సమీపంలోని పశ్చిమ కనుమల్లో ఓ పురాతన వ్యవసాయ పద్ధతిని గుర్తించారు. పెద్ద పెద్ద రాళ్ళను చెక్కి తొట్లు నిర్మించారు. ఆ తొట్లలో నీటిని నిల్వ చేసేవారు. కొన్ని బాటసారులకు మంచి నీటిని నిల్వ చేసే అందించేవి. ప్రతి కోటకు దాని స్వంత నీటి నిల్వ సామర్థ్యము, నీటిని ఒడిసిపట్టుకొని జాగ్రత్తగా వినియోగించిన పద్ధతులుండేవి. బావులు, దొరువులు, చెలమలు, చెరువులు, కుంటలు ఇలా నిర్మించారు.

ప : అవును... రాజస్థాన్‌లో కూడా ఇంటి కప్పు నిర్మాణం నీటిని ఒడిసి పట్టడానికి వీలుగా నిర్మించేవారు. వర్షపు నీరు భూగర్భంలో నిర్మించుకున్న ట్యాంకుల్లోకి చేరేది. దానినుంచి పైపులు, సొరంగాలు లాంటి వాటి ద్వారా వినియోగంలోకి తెచ్చారు. అవన్నీ సాంప్రదాయిక నీటి సంరక్షణ పద్ధతులు. ఇంకుడు గుంతలు నిర్మించారు. ఈనాటికి మధ్యప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్రలోని కొన్ని ప్రాంతాలలో పాత పద్ధతులు కొనసాగిస్తున్నారు.

ఆ : గ్రామీణ ప్రాంతాలలో వర్షపు నీరు త్వరగా నదులకు చేరుతుంది. వర్షాధారిత నదులు వర్షాకాలంలో నీటితో కళకళలాడుతుంటాయి. కాలం మారగానే ఇంకిపోతాయి. ఎక్కువ నదుల నీరు సముద్రానికి చేరి వృథా అవుతోంది. ఈ నీటి వృథాని అరికట్టాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది. అయితే పట్టణ ప్రాంతాలలో నీటి సంరక్షణా చర్యలు ఉన్నాయి. భూగర్భ ట్యాంకులు, ఇంకుడు గుంతలు లాంటివి. వీటివల్ల భూగర్భ నీటిమట్టం పెరుగుతుంది. అంతేకాకుండా నీటి భరోసానిస్తున్నది.

శ్రీ : జల సంరక్షణ అనేది నీటి కొరతను తగ్గించడమే కాకుండా భూగర్భ నీటి స్థాయిని పెంచుతుంది. పర్యారవణ హితం, ఫ్లోరైడ్‌ను, నైట్రేట్లను విరళీకరిస్తుంది. అంటే నీటి నాణ్యత పెరుగుతుంది. పట్టణ ప్రాంతాలలో జలసంరక్షణ పద్ధతులు నేల కోతలను, వరద ఉధృతిని తగ్గించడానికి సహకరిస్తాయి.

.. 9.

అ : రహీం దోహా గుర్తుందా? 'రహీం పాని రఖియ బిన్ పాని సబ్ సున్ – పాని గయె న ఉబ్రె, మోతి, మాకస్, చన్...." ఎంత నిజం? దానర్థం నీరు లేకుంటే ముత్యాల్లేవు, మానవుల్లేరు, జీవం లేదు, సంపద లేదు, అసలు మనమే ఉండము.

అందరు చప్పట్లు చరుస్తారు.

అ : ఇప్పుడు నా విషయానికొస్తా. వాయు కాలుష్య ప్రభావాలు మనందరికి తెలుసు. మీరందరు పత్రికల్లో చదివి వుంటారు. ఢిల్లీ నగరం కాలుష్య దుప్పట్లో ఉందని. అది మన రాజధాని. ఆ నగరమే కాదు. చాల నగరాల దుస్థితి అదే.

ల : నాన్నా! ప్రజలు గాలిని శుభ్రపరిచే పరికరాలను ఇళ్ళల్లో, కార్లల్లో బిగించుకుంటున్నారు కదా!

అ : అది కూడా సమస్యలో భాగమే. నేను ఇంతకుముందే చెప్పా. యంత్రాలపై మానవులు ఆధార పడకూడదని. కార్లలో గాలి ఫిల్టర్స్ వాడుతున్నారన్నావ్. కాని వాయు కాలుష్య కారకాల్లో కార్ల వినియోగం ఓ పెద్ద కారణం. విద్యుత్ వినియోగంలో వచ్చిన అభివృద్ధి కూడా వాయు కాలుష్యానికి ప్రధాన కారణం. ఎందుకంటే థర్మల్ విద్యుత్ కేంద్రాల్లో బొగ్గును మండించి విద్యుత్ ఉత్పత్తి చేస్తారు.

ఆ : అభిలాష్‌గారు మంచి పాయింటు చెప్పారు. గీతం చెప్పినట్లుగా మనం రెడ్యూస్ – రీయూజ్ – రీసైకిల్ పాటించాలి. భూమిమీద వనరులు పరిమితం. కాని మానవుల అత్యాశలకు అంతు లేదు. అందువల్లే వనరులను సంరక్షించుకోవాలి.

ప : ఒక్కోసారి ఈ మానవులు అర్థం కారు. అందమైన, జీవవైవిధ్యమైన, రంగురంగుల ప్రకృతి కలిగిన ఈ భూమిని ధ్వంసం చేస్తూ, విశ్వంలో ఎక్కడో సుదూరంగా ఉండే భూముల కొరకు అన్వేషిస్తున్నారు.

శ్రీ : అభిలాష్‌గారూ మీకు తెలుసు. వాతావరణంలో కార్బన్ డయాక్సైడ్ శాతం 300 పిపియం ఉంటేనే ప్రమాదకర స్థాయికి చేరుకున్నట్లు కాని ప్రస్తుతం అది 400 పిపియం స్థాయిలో ఉంది. ఇంకా పెరుగుతోంది కూడా. అనుమానమే లేదు. భూగోళం మండుతున్నది. గ్లోబల్ వార్మింగ్ వాతావరణ మార్పులకు దారితీస్తున్నది. కొత్త కొత్త రోగాలకు కారణమౌతున్నది. అలాగే పంటలపై రసాయన ఎరువులు, పురుగుమందుల దాడి అధికంగా వుంది. అకాల వర్షాలు, కరువు కాటకాలు, భూములు బీడుగా మారడం తరచుగా సంభవిస్తున్నాయి.

ఆ : వేసవిని తట్టుకోడానికి పలుచని, వదులైన, కాటన్ దుస్తుల పరిష్కారం ఉన్నా, దాన్ని వదలి ఊపిరాడని దుస్తులు వేసుకొని, వేడిని తట్టుకోడానికి ఏసీలు వాడుతున్నాం. అలాగే చలికాలం కూడా ఉన్ని దుస్తులతో చలి కాచుకోవచ్చు కాని హీటర్లు వాడి విద్యుత్ వినియోగాన్ని పెంచుతున్నాం.

గీ : అవునాంటీ! జల సంరక్షణ పద్ధతుల గురించి పరిశోధిస్తున్నప్పుడు చాలా విషయాలు గ్రహించాను. నీటి లభ్యత తక్కువ ఉన్న ప్రాంతాలకు, వర్షాభావ ప్రాంతాలలో నీటి సంరక్షణకు ఇప్పటికే అనేక పద్ధతులు వాడుకలో వున్నాయి. అయితే వీటిని ప్రజలే విస్మరించారు అనిపిస్తుంది. ఈమధ్య విడుదలైన ఓ నివేదికలో చదివాను మౌర్యుల కాలంలోని జల సంరక్షణ చర్యలు చేపట్టి బీహార్‌లోని కొన్ని ప్రాంతాలలో కరువును ఎదుర్కొన్నట్లు పేర్కొన్నారు.

ల : అన్నయ్యా! మా టీచర్ చెప్పింది రాజస్థాన్ ప్రజలు నీటిని నిల్వ చేసుకోడానికి పెద్ద డ్యాములు, ఖాదిన్, జోహార్ ఇంకా టాంకస్ లాంటివి నిర్మించారని ఇలాంటి పద్ధతులే జల్ తలయ్ పేరిట ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలో చేశారని. మధ్యప్రదేశ్‌లో హవేలి, బీహార్‌లో అహర్ పేరుతో కార్యక్రమాలు చేశారట.

శ్రీ : లయా! నీకు కూడా చాలా విషయాలు తెలుసు. వావ్!

ల : మా టీచర్ ఇంకా చాలా చెప్పారంకుల్! ప్రతి నీటి చుక్కని ఒడిసి పట్టి సంరక్షించుకోవాలి. మనకు ఎంత నీరు అవసరమో అంతే వినియోగించాలి. ప్రజలకు నీటి సంరక్షణ పట్ల అవగాహన కలిగించాలని, విస్తృత ప్రచారం చేయాలని, అలాగే నీటి సంరక్షణకు కొత్త పద్ధతులు అన్వేషించేటట్లు స్నేహితులను, బంధువులను ప్రోత్సహించాలని, మన ఇళ్ళు నీటి వృథా కేంద్రాలుగా వుండకూడదని అంటే మన ఇళ్ళలో తరచుగా కొళాయిలు, ట్యాంకులు లీకవుతూ నీరు వృథాగా పోతుంది. ఇది జరగకూండదని ఇలా చాలా విషయాలు నేర్పారు.

గీ : లయా! నువ్వు చెప్పింది వింటుంటే నువు నా మొత్తం ప్రాజక్టు సమీక్షించినట్టుంది.

(అందరూ కేరింతలు, చప్పట్లు)

ల : టాయిలెట్లలో ఎక్కువ నీటిని అనవసరంగా వినియోగించొద్దు. కొలాయి నీటిని వదలి పళ్ళు తోముకోవడం, దడ్డం గీసుకోవడం, మొహం కడగడం లాంటివి చేయకూడదు.

... 11.

నాన్నా! అన్నయ్యా! మీరు కారుని శుభ్రం చేసేటపుడు ముఖ్యంగా బకెట్ నీటిని తీసుకోండి తప్ప పైపు నీటిని ఉపయోగించొద్దు.

గీ : ఇంకా!

ల : కూరగాయలు, బియ్యం లాంటి వాటిని కడిగిన నీటిని డ్రెయినేజీలో వదలకుండా మొక్కల పెంపకం లాంటి వాటికి వినియోగించాలి. వృథా నీటిని తొట్లలోనో, డ్రమ్ముల్లోనో పట్టివుంచి వాటిని ఇతర అవసరాలకు పునర్వినియోగించాలి. అయితే నీటిని పాత్రలలోనే నిల్వ చేయాలి.

ప : ఏకమిగిన చెప్పేస్తున్నావ్ కొంచెం ఊపిరి పీల్చుకో.

శ్రీ : లయ, ఆచరింరచగల పరిష్కారాలు చూపిందనేది నా అభిప్రాయం. ఈ సూచనలను పాటిస్తే చాలు మన భూమి తిరుగులేని గ్రహంగా జీవులతో కళకళలాడుతుంది.

ఆ : నూటికి నీరుపాళ్ళు నిజం శ్రీకర్! భారతీయ జీవనంలోనే ప్రకృతి సంరక్షణ పద్ధతులున్నాయి. అయితే ఎక్కడో ఆ లింక్ వేరుపడింది. సమయం ఆసన్నమైంది. చేయి చేయి కలిపి సంరక్షణ చర్యలకు శ్రీకారం చుట్టాలి. మన అలవాట్లు మార్చుకోవాలి. సమస్యను పరిష్కరించుకోవాలి.

అ : ఆశిఫాగారు మీ అభిప్రాయంతో ఏకీభవించే ముందు ఓ మాట. కొన్ని అలవాట్లు మార్చుకోవాల్సిన అవసరం లేదు. ఎందుకంటే అవి మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి.

ప : ఏంటో అవి? ఏ అలవాట్ల గురించి మీరు చెప్పేది?

అ : ఉదయం అల్పాహారం తీసుకోవడం. పర్యావరణ పరిరక్షణపై మీ చర్చ ముగిసినట్లయితే నేను చెప్పిన దానిపై దృష్టి పెట్టండి. ఈలోపు త్వరగా అల్పాహార విందును ముగిద్దాం.

ప : శాంతీ...త్వరగా డైనింగ్ టేబుల్ మీదకు పదార్థాలన్నింటిని చేర్చు. పన్నీరు పకోడా, హల్వా, అందరికీ టీ సమకూర్చమ్మా శాంతీ!

అ : మంచి రుచికరమైన అల్పాహారం. పండ్లు, ఫలహారాలు కూడా చాలా బాగున్నాయి. ఎలా అనిపిస్తుంది అంటే కష్టానికి ఫలితాలు దక్కినట్లు, మంచి ఫలాలు లభించినట్లు.

(అందరి నవ్వులు)